





మున్సిపాలిటీ సాధరణ సమావేశాన్ని బహిష్కరించిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

# మున్సిపల్ సమావేశం రసాభాస

- కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలపై ఆగ్రహం
- బహిష్కరించిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ సహా పాలకవర్గం

చెన్నూర్, నవంబర్ 27 : చెన్నూర్ మున్సిపాల్ కమిషనర్ మురళీకృష్ణ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలపై పాలకవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్మన్ అర్చనా గిల్డా అధ్యక్షతన బుధవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. కమిషనర్ తీరుపై పలువురు సభ్యులు నిలదీయడంతో సమావేశంలో రసాభాస చోటు చేసుకున్నది. పాలకవర్గంతో సంబంధం లేకుండా ఇష్టారీతిన పలు నిర్ణయాలు తీసుకుంటుండడంపై సభ్యులు ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులైన కౌన్సిలర్లు ప్రజల సమస్యలను తీసుకువస్తే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కొద్ది రోజుల నుంచి వార్డుల్లోని బోర్లకు తాళాలు వేసి, ప్రజలకు నీటి సరఫరా నిలిపివేస్తుండడంపై కౌన్సిలర్ రేవెల్లి మహేశ్ కమిషనర్‌ను నిలదీశారు. 8 మంది పారిశుధ్య కార్మికులను తొలగించడంపై సభ్యులు నిలదీశారు. దీంతో ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించిన అనంతరం చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు పోగుల సతీశ్, కమ్మల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, రేవెల్లి మహేశ్, నసీమా బేగం, చిలుకమారి శరణ్య, జగన్నాథుల శ్రీనివాస్, జోడు శంకర్, దోమకొండ అనిల్, వేముల శారద, మేడ స్రవంతి, తుమ్మ రమేశ్, నాయిని శ్యామల, కో–ఆప్షన్ సభ్యుడు అయూబ్ సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం వీరంతా మంచిర్యాలకు వెళ్లి కమిషనర్‌పై కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఫిర్యాదు చేశారు.

# శైలజ మృతికి నిరసనగా బంద్

వాంకిడి, నవంబర్ 27 : గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి నిరసనగా మాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యాణిజ్య, వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. ముందుగా మాలీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు వాడై బాబురావు ఆధ్వర్యంలో జ్యోతి బాపూలే విగ్రహం వద్ద నాయకులతో కలసి విద్యార్థిని మృతిపై మౌనం పాటించారు. అనంతరం ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షుడు గుర్నులే నారాయణ, ప్రచార కార్యదర్శి సెండే సుధాకర్, క్యాషియర్ బెండారే కృష్ణజి, నాయకులు మెంగాజి, పురుషోత్తం తదితరులున్నారు.

కౌటాల, నవంబర్ 27 : కౌటాల మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ పాటించాయి. శైలజ ఆత్మకు శాంతి కలుగాలని పలు పాఠశాలల్లోని విద్యార్థులు మౌనం పాటించారు.

కెరమెరి, నవంబర్ 27 : మాలీ సంఘం, విద్యార్థి సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు పూర్తిగా బంద్ పాటించాయి. అన్ని పాఠశాలలో శైలజ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

# ప్రకృతిని భావితరాలకు అందించాలి

**బెల్లంపల్లి ఫారెస్ట్ రేంజర్ పూర్ణ చందర్**

కాసిపేట, నవంబర్ 27 : కాసిపేట మండలం ముత్యంపల్లి సెక్షన్ గురువాపూర్ అటవీ ప్రాంతంలో తెలంగాణ మోడల్ స్కూల్ 53 మంది విద్యార్థులకు బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణ చందర్ వనదర్శిని నిర్వహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణ కోసం చేస్తున్న పనులను ఒక్కొకటిగా చూపిస్తూ, వాటి ఉపయోగాలను వివరించారు. అడవిని జాగ్రత్తగా కాపాడడం వల్ల వన్యప్రాణుల సంతతి పెరిగిందని, ఈ మధ్య కాలంలో పెద్దపులి కూడా వచ్చి తిరిగివెళ్లిందని, పాదముద్రలు చూపించారు. అడవిలోని వృక్ష జాతులు, సీతాకోక చిలుకలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బీ ప్రవీణ్ నాయక్, బీట్ ఆఫీసర్లు శ్రీధర్, యుగేందర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయులు నాగమల్లయ్య, గణేశ్, సుష్మా, మాధురి, స్వరూపా, రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి**



నూతనంగా ఎన్నికైనా మంచిర్యాల జిల్లా ట్రస్మా కమిటీ సభ్యులతో రాష్ట్ర నాయకులు

సీసీసీ నస్పూర్, నవంబర్ 27: ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి పేర్కొన్నారు. సీసీసీ నస్పూర్‌లో బుధవారం ట్రస్మా జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ట్రస్మా 20 ఏళ్ల క్రితం 10 మందితో ప్రారంభమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ యూనియన్ 17వేల పాఠశాలల్లో విద్యారంగానికి ఎనలేని సేవలందిస్తున్నదని తెలిపారు. 38 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారని, 2 లక్షల మందికి జీవనోపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. నూతనంగా ఎన్నికైనా మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ అనంతరెడ్డి, సెమ్స్ ఒలింపియాడ్ కన్వీనర్ రాంచంద్రారెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెట్టం మల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి చిందం చంద్రశేఖర్, నస్పూర్ మండలాధ్యక్షుడు మైదం రామకృష్ణ, కార్యదర్శి ఊట్ల సత్యనారాయణ, జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక..**

సమావేశం అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మరోసారి అబ్దుల్ అజీజ్‌ను ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రేగళ్ల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్యాం సుందర్‌రెడ్డి, కోశాధికారిగా రామకృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా బత్తిని దేవన్న, చీఫ్ అడ్వైజర్‌గా జార్జ్, జిల్లా ప్రెస్ ఇన్‌చార్జిగా అంబాల రాజ్‌కుమార్, పబ్లిసిటీ ఇన్‌చార్జిగా ఖాజాక్రముద్దీన్, ఉపాధ్యక్షులుగా ప్రమోద్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జోబిన్, రాజన్న, జిల్లా ఉమెన్ ఇన్‌చార్జిగా రజినీ, సంయుక్త కార్యదర్శులుగా సన్నీ, మణికంఠ, సొఫియాన్, రవీందర్ ఎన్నికయ్యారు. వీరితో రాష్ట్ర అధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేయించారు.



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ, మండల స్పెషల్ ఆఫీసర్

# తప్పులు లేకుండా చూడాలి

జైపూర్, నవంబర్ 27 : సమగ్ర సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ ఆపరేటర్లకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న డేటా ఎంట్రీ ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. వసతి గృహంలో మెస్‌కమిటీ రిజిష్టర్, డైలీ ఇష్యూ రిజిష్టర్‌ను పరిశీలించారు. తహసీల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపురావు పాల్గొన్నారు.

కోటపల్లి, నవంబర్ 27 : సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్ నమోదు చేయాలని జడ్పీసీఈవో గణపతి, కోటపల్లి మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం సూచించారు. మండలంలో జరుగుతున్న ఆన్‌లైన్ నమోదు కార్యక్రమన్ని పరిశీలించి, ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ ముల్కల్ల సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

తాండూర్, నవంబర్ 27 : సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ తప్పులు లేకుండా చూడాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ ఆపరేటర్లను ఆదేశించారు. తాండూర్ తహసీల్, ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న డేటా ఎంట్రీని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఎంఈవో మల్లేశం, ఎంపీవో అనిల్ కుమార్ ఉన్నారు.

కాసిపేట, నవంబర్ 27 : కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి సాంబ శివరావు పరిశీలించారు. ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్న, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, సూపరింటెండెంట్ ఆకుల లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

మంచిర్యాల అర్బన్, నవంబర్ 27 : చట్టాలపై విద్యార్తులకు పూర్తి అవగాహన ఉండాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారంరెడ్డి అన్నారు. బాల వివాహ ముక్త భారత్ నినాదంతో బాల్య వివాహాల నిర్మూళనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సాయికుంట జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ అడిషనల్ కౌన్సిల్ శ్రీనివాస్, సీడబ్ల్యూసీ మెంబర్ సౌజన్య, హెచ్ఎం నహీం ఫాతిమా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, నవంబర్ 27 : విద్యార్థి దశ నుంచే చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ సూచించారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, ఏజీపీ సత్యం, న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, సురేందర్, రాజేశ్వర్, శ్రీధర్, సుమన్‌చక్రవర్తి, రవికుమార్, పద్మ, శివశంకర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, నవంబర్ 27 : నస్పూర్ కేజీబీవీలో విద్యార్థులకు డాక్టర్ కృపాబాయి, ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు అవగాహన కల్పించారు. జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్య సిబ్బంది పద్మ, వసుమతి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, నవంబర్ 27 : జిల్లా కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్తులకు వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. వైద్యాధికారులు కృపాబాయి, కాంతారావు, పద్మ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గూడెంలో 'కార్తీక' పూజలు

దండేపల్లి, నవంబర్ 27 : గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సత్యదేవుడిని బుధవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 300 మంది దంపతులు సామూహిక వ్రతాలు ఆచరించారు. ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. మాదాపూర్‌లోని శ్రీకృష్ణ గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేధపండితులు నటరాజ్ శర్మ, పురోహితుడు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు మహా రుద్రాభిషేఖం నిర్వహించారు. అధిక సంఖ్యలో దంపతులు వ్రతాలు ఆచరించారు.

## అటవీ హక్కులపై అవగాహన

కాసిపేట, నవంబర్ 27 : కాసిపేట మండలం దేవాపూర్ పంచాయతీ పరిధి పెద్దాపూర్ గ్రామంలో కొలాం గిరిజనులకు అటవీ హక్కులపై సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, బీఆర్ఎల్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ముందుగా ర్యాలీ తీశారు. అటవీ సంపద వెదురు, తేనె, పరికి పండ్లు, బంక, అల్లే తడకలు, గంపలు, మొదలగువాటిపై పూర్తి హక్కులను కొలాం గిరిజనులకు ప్రభుత్వం కల్పించి, గ్రామాలకు అధికారులను పంపి కొనేలా చర్యలు చేపట్టాలనే అంశంపై అవగాహన కల్పించారు. పెద్దాపూర్, కొలాంగూడ, పావుగూడ, జెండాగూడలో 8 రకాల అటవీ హక్కులను వివరించారు. కార్యక్రమంలో ఆ సంస్థ పీవో చంద్రకాంత్, కవిత, మహేందర్, ఆదివాసీ నాయకులు మడావి అనంత్ రావ్, ఆత్రం మహేశ్, భగంతరావ్, భీంరావ్, గ్రామ పటేళ్లు, ప్రజలు పాల్గొన్నారు.

## శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలి

వేమనపల్లి, నవంబర్ 27 : ఫుడ్ పాయిజన్‌తో మృతిచెందిన విద్యార్థిని శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాలి సంఘం మండలాధ్యక్షుడు నెండుగూరి మధుసూదన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వేమనపల్లి తహసీల్దార్ రమేశ్‌కు వినతి పత్రం అందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లేపోంతోనే విద్యార్థిని మృతిచెందిందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇల్లు, ఐదెకరాల భమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు మోర్ల రమేశ్, మోర్ల మొండి, శ్రీనివాస్, ఆదె శంకర్, జనార్దన్, హరీశ్‌కుమార్, సతీశ్, ఆదె పున్నం పాల్గొన్నారు.

కన్నెపల్లి, నవంబర్ 27 : విద్యార్థిని శైలజకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సరైన వైద్యం అందక విద్యార్థిని మృతిచెందిందని ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మనోహర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వమే బాధ్యత వహించాలని, కారకులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.





రేపటి నుండి: శాంతి - నారాయణగూడ, ఆరాధన ఎ/సి - తార్నాక

| | | |
|---|---|---|
| PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.30,5.15,8.00 | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.00,8.00PM | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30PM |
| PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30.10.55 | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.40,7.30 PM | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 7.35PM |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.40,11.10 | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.20,7.30,10.40PM | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 7.00PM |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45,4.20,7.30,10.50 | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 4.15,10.20 | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.50PM |
| PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.30,4.30,7.45,11.00 | INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 1.15,7.40,10.50 | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,2.10,8.00 |
| PVR గలేరియా - పంజాగుట్ట 1.35,7.05,10.45 | INOX అశోక - వై.జంక్షన్ 10.40,1.40,7.45PM | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.30,8.00,10.50 |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.25,7.35,10.45 | AMB ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.20,7.50 | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 2.10,8.00,10.50 |
| PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.00,4.10,10.45 | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 7.00PM | రాఘవేంద్ర-మల్కాజ్‌గిరి 11.00,1.40,8.00 |
| PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.45,10.50 | MOVIETIME స్కైమాల్ ఎ/సి - సనత్‌నగర్ 4.00PM | లక్ష్మినరసింహ - మియాపూర్ 11.00,1.40,8.00 |
| PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.45,11.00 | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.15PM | MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,7.35PM |
| PVR ATRIM మాల్ -గచ్చిబౌలి 4.45,11.10 | AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.25,1.00,7.45PM | TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.40,7.30PM |
| PVR PRISM మాల్ - గచ్చిబౌలి 2.00,7.55 | ఎఎఎ - అమీర్‌పేట్ 4.35PM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35,10.45PM |
| Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.05,8.10PM | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.50,4.35,8.15PM | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 2.45PM |
| Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.15,8.00PM | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.25PM | జెపి - చందానగర్ 1.20,7.15PM |
| Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,1.25,4.40.8.05 | | |